# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 24 నవంబరు, 2024 | పేజీలు : 07


## కన్నుల పండువగా సుదర్శన హోమం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** హిందూ ధర్మంలో అత్యంత శక్తి వంతమైన యాగాలలో ఒకటైన సుదర్శన నరసింహ హోమం మంత్రోచ్చారణల మధ్య వేద పండితులు కృష్ణ మాచార్యులు, శ్రీనివాసచార్యులు, వెంకన్నచార్యుల ఆధ్వ ర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి నరసింహ సీతారామచంద్ర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు శనివారం రెండవ రోజు కొనసాగాయి. ఈ యాగంం ద్వారా ప్రజలు అనారోగ్య సమస్యలు, ఆర్థిక పరమైన కష్టాల నుండి విము క్తులవుతారని పండితులు పేర్కొన్నారు. లోక కళ్యాణం కోసమే యాగాలను, హోమాలను చేయడం భారతీయ సంస్కృతిలో అనాదిగా ఉందని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** దివ్యాంగులను ఎవరు చిన్న చూపు చూడవద్దని దివ్యాంగులు ఆందోళన చెందకుండా ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి క్రీడోత్సవాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రంథాలయాల చైర్మన్ రవిచందర్‌లతో కలిసి మంత్రి జెండా ఊరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అవయవాలు పనిచేస్తే లేవని ఆందోళన చెందకుండా క్రీడల్లో, ఉద్యోగ రంగాలలో రాణించాలని కోరారు. గత పాలకులు దివ్యాంగుల సంక్షేమం కోసం రూ.10 కోట్లు కేటాయించగా నేటి ప్రజా ప్రభుత్వం రూ.50 కోట్లను కే టాయించిందని, ఇప్పటికే వికలాంగులకు పలు రకాల వాహనాలు అందిస్తుండగా రా నున్న రోజుల్లో వారు వ్యాపారాలు చేసుకొని అభివృద్ధి చెందడానికి మాడల్ వాహనాలు అంద జేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సం క్షేమాధికారి కె శిరీష, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి తుల రవి, దివ్యాంగుల సంఘాల నాయకులు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు నాణ్యమైన భోజనం

### రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆక స్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ వంటగదిలో మధ్యాహ్న భోజనం కోసం వండిన వంటకాలను పరిశీలించారు. స్టోర్ రూమ్, డార్మెటరీ హాల్ లను తనిఖీ చేసి అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహార పదార్థాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతున్నదని భవనం అసంపూర్తి నిర్మాణంలో ఉన్నదని సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా జిల్లా విద్యాశాఖ అధికారి తో ఫోన్లో మాట్లాడి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను మరొక భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించా తరువాయి 2లో

## సర్వే వివరాలు జాగ్రత్తగా నమోదు



### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాలను అత్యంత జాగ్రత్తగా ఈ నెల 30వ తేదీ నాటికి ఆన్ లైన్ లో నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సర్వే వివరాలను డేటా ఎంట్రీ చేయడంపై ఎంపీడీవోలు, ఎంపిఒ, ఎంపిఎస్వోలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను డేటా ఎంట్రీ ఆపరేటర్లు శనివారం నుండి 30వ తేదీ వరకు వివరాల నమోదును పూర్తి చేయాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎన్యుమరేటర్ కలిసి సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సర్వే పత్రాలను భద్రంగా భద్రపరచాలన్నారు. సర్వే పత్రాల భద్రత విషయంలో సూపర్వైజర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇడిఎం శ్రీధర్, ఎంపిడిఒలు, ఎంపిఒలు, ఎంపిఎస్ఒలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తాం

### ఇప్పటికే ఐదు గ్యారంటీలు విజయవంతంగా అమలు : మంత్రి సీతక్క

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ప్రజాపాలన కళాయాత్ర ప్రభుత్వ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలని, ఇచ్చిన హామీలలో ఇప్పటికే ఐదు పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని, మరో రెండు గ్యారంటీ త్వరలో అమలు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలపై రెండు బృందాల కళాకారులు గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వ వివరాలను తెలియజేస్తున్న సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో కళాకారులు నిర్వహిస్తున్న కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రైతు రుణమాఫీ, ఉచిత కరెంట్, మహిళలకు ఆర్టిసిలో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేత, పది లక్షల రూపాయలలోపు ఆరోగ్యశ్రీ పథకాలను విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని, మరో రెండు పథకాలు అయినా మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు రూ.2500, ఫించన్ల పెంపు పథకం క్రింద మహిళలకు రూ.2500, పింఛన్ల పెంపు కార్యక్రమాన్ని త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. ప్రభుత్వంపై కొందరు కావాలని ఆరోపణలు చేస్తున్నారని గ్రామాల్లో ప్రభుత్వ పథకాలను పొందుతున్న వివరాలను వివరించాలని సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండి రఫిక్, పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, టిఎస్ఎస్ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనుల హక్కుల సాధనకు కృషి




ప్రజాపక్షం/తరిగొప్పుల: గిరిజనుల హక్కుల సాధనకు కృషి చేయాలని సేవాలాల్ సేన సెంట్రల్ కమిటీ, వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ ప్రేమ్‌చంద్ నాయక్, సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షులు చినబాబు నాయక్ అన్నారు. శనివారం సేవాలాల్ సేన మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సభావత్ అల్వాతి నాయక్ అధ్యక్షతన సేవాలాల్ మండల మహాసభ ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సభకు వారు హాజరై మాట్లాడుతూ ధార్మికుడు సేవాలాల్ మహరాజ్ చూపించిన మార్గంలో నడవలన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కలిచిన హక్కుల సాధనకై ఏర్పడ్డ ఒక విజనరీ నినాదం, మా తండాలో మా రాజ్యం మేమంత మందిమి మాకంత వాటా అనే నినాదంతో ఏర్పడ్డ సేవాలాల్ సేన 9 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం సాగించిందన్నారు. మండల కేంద్రంలో బంజారా భవనానికి స్థలం కెటాయించి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, గిరిజనులకు డిప్యూటీ సీఎం, నాలుగు ఎమ్మెల్సీ స్థానాలతో పాటు తదితర డిమాండ్‌లను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేందర్, నాయకులు రామచంద్రు, రమేష్ గిరి మహరాజ్, జిల్లా అధ్యక్షులు శంకర్, సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, యువసేన జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, విద్యార్థి సేన జిల్లా నాయకులు అనిల్ చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం

(మొదటి పేజీ తరువాయి)

లని, శీతాకాలం దృష్ట్యా స్నానాలకు వేడి నీటిని అందించేందుకు వాటర్ హీటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఒక జత యూనిఫామ్ మాత్రమే అందించారని మరొకజత యూనిఫామ్ అందించాలని డీఈఓను ఆదేశించారు. సిబ్బంది సమయ పాలన పాటిస్తూ విధులకు సకాలంలో హాజరు కావాలని స్పష్టం చేశారు. పాఠశాలలలో ఆర్వోవాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఏదేని ఆరోగ్య సమస్య వస్తే వెంటనే వైద్య సేవలు అందించాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల స్పెషల్‌ఆఫీసర్ వేణు,సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## బుడిగ జంగాల ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం



ప్రజాపక్షం/చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన బేడ బుడిగ జంగంలా ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ నల్లబెల్లి హేమకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన బేడ బుడిగ జంగంల చిట్యాల మండల యూత్ అధ్యక్షుడు పురాణ సంపత్ మాట్లాడుతూ బేడ బుడిగ జంగంల కులానికి చెందిన వారమని మా బుడిగ జంగం కులం ఎస్సీ జాబితాలో ఉందని, మా గ్రామానికి చెందిన కొందరు బిసి కులానికి చెందిన వారమని మమ్మల్ని రాజకీయంగా దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నారని తెలిపారు. మా కులం ఎస్సీ జాబితాలోని ఉందని తాహశీల్దారు హేమ కు వినతి పత్రం అందజేస్తూ తెలిపారని వారు అన్నారు. ఇప్పటికైనా మమ్మల్ని అలా అనే వారందరికీ తెలిసేలా తాహశీల్దార్ అలాంటివారికి కనువిప్పు కలిగేటట్టు చూడాలని, విన్నవించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేడ (బుడిగ) జంగం చిట్యాల మండల కమిటీ సభ్యులు పురాణం సారయ్య, పురాణం లింగమూర్తి, సాయిలు, కృష్ణ, రాజు,సమ్మయ్య, భవాని, ప్రభాకర్, సాగర్, అనిల్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

ప్రజాపక్షం/చిట్యాల:పశువులు యదకు వచ్చినప్పుడు లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేస్తే మేలు జాతి ఆడదూడలు వృద్ధి చెందుతాయని ఏడి ఏహెచ్ డాక్టర్ వెంకన్న అన్నారు. జిల్లా పశుగానాభి వృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని తిరుమలపూర్ గ్రామంలో శనివారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఏడి డాక్టర్ వెంకన్న ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ రైతులు పాడి పశువులు యాదకు వచ్చినప్పుడు అందుబాటులో ఉన్న పశువైద్యాధికారులను సంప్రదిస్తే లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయిస్తే మేలు జాతి ఆడదూడలు వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ శిబిరంలో 34 పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులను పంపిణి చేయడం జరిగిందన్నారు. చల్లగరిగ శాఖ పశువైద్యాధికారి అజయ్, డాక్టర్ మైథిలి, గోపాలమిత్రసూపర్ వైజర్ ప్రకాష్ రెడ్డి, గోపాలమిత్ర లక్ష్మణ్, పశువైద్య సిబ్బంది సుజాత, కరుణాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/దామెర : దామెర మండలం పులుకుర్తి గ్రామానికి చెందిన గోవింద రాజు ఇటీవలే ప్రమాద వశాత్తు మృతి చెందగా ఆయన కుటుంబానికి దశదిన కర్మ గోవింద రాజు 1995–96 సంవత్సరం 10వ తరగతి క్లాస్ మేట్‌లు శనివారం మృతుడి కుటుంబానికి రూ.70,000 ఆర్థిక సహాయం చేశారు. వారు మాట్లాడుతూ పదవ తరగతి చదువుకొని దాదాపు 25 సంవత్సరాలు కావసున్నా స్నేహితులమంతా మర్చిపోకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ రెండు సంవత్సరాలకు ఒకసారి క్లాస్ మెట్లం అంద రం కలిసి సాధక బాధకాలు చెప్పుకునేవారమని, ప్రస్తుతం గోవిందు రాజు తమకు దూరం కావడం చాలా బాధాకరమని వారు అన్నారు. స్నేహితులు దుబాసి కిషన్, ఇస్మాయిల్, తదితర స్నేహితులందరూ పాల్గొన్నారు.

## రేపు వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

ప్రజాపక్షం/ కమలాపూర్: తౌటం ఝాన్సీ రాణి రవీందర్ చైర్మన్ గా కమలాపూర్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం రేపు మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట రామిరెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, ఇతర ముఖ్య కాంగ్రెస్ నాయకులు హాజరవుతున్నారు. కమలాపూర్ మండలంలోని రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎంపిటిసి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్ తెలిపారు.

## కెజిబివిని ఆకస్మిత తనిఖీ చేసిన డిఇఒ రాజేందర్

ప్రజాపక్షం/మల్హర్: మండలంలోని దబ్బాగట్టు కస్తూర్బా పాఠశాలను డిఇఓ రాజేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థినిలకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, ఉపాధ్యాయులు టైం కు వస్తున్నారా లేదా నీళ్ల వసతి ఎలా ఉంది అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పదవ తరగతి ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయా లేదా పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అని స్పెషల్ ఆఫీసర్ మహేశ్వరిని, పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలపై పాఠశాల ఉపాధ్యాయినీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్, సిఆర్ పి.సమ్మయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటాపురం కెజిబివిని సందర్శించిన జిసిడిఒ





ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు): ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో గల కెజిబివిని శనివారం జిసిడిఓ, కాంప్లెక్స్ హెచ్ఎం నరసింహులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె తరగతిలోని విద్యార్థులను చదివించడం జరిగింది. అలాగే విద్యార్థినిలను మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని అన్ని రిజిస్టర్లను పరిశీలించి ప్రొవిజన్స్, వెజిటేబుల్స్ తనిఖీ చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి శుభ్రంగా ఉన్నాయని తెలుసుకున్నారు. ఉపాధ్యాయినీలు రాత్రి విధులు నిర్వహిస్తున్నారుని కావున పిల్లలను ఇంటికి మర్చిపోయే విధంగా చూసుకోవాలని, మెనూ ప్రకారం ప్రభుత్వం ఇస్తున్న పౌష్టిక భోజనాన్ని విద్యార్థులను అందించాలన్నారు. 10వ తరగతి విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ చెక్ చేసి పిల్లలతో పాటు వారు కూడా అక్కడే కూర్చొని మధ్యాహ్న భోజనం చేశారు. ఈ తనిఖీలో కాంప్లెక్స్ హెచ్ఎం నరసింహులు స్పెషల్ ఆఫీసర్ శిరీష, ఉపాధ్యాయునీల బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి:కలెక్టర్



ప్రజాపక్షం/జనగామ టౌన్: విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాసా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. కలెక్టర్ వెంట వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ఉన్నారు. ఫోటో రైటఅప్: 23 రాయపర్తి 01:

## కరాటే పోటీలో బంగారు పతకం సాధించిన గురుకుల విద్యార్థిని

ప్రజాపక్షం/రాయపర్తి : మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల కు చెందిన 8 వ తరగతి విద్యార్థిని ఎం. హరిప్రియ జాతీయ స్థాయిలో గోవా లో నిర్వహించిన కరాటే పోటీలలో బంగారు పతకం, కాంస్య పతకం సాధించినదని శనివారం కళాశాల ప్రిన్సిపల్ సరిత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని హరిప్రియ ను ప్రిన్సిపల్ సరిత,ఉపాధ్యాయులతో కలిసి శాలువాతో సత్కరించి,అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లీలా,పిడి కలమ్మ, ఉపాధ్యాయులు రమ్యసుధ,సృజన,కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ఎంపిడిఒ

ప్రజాపక్షం/మహాదేవపూర్:మండలకేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఎంపిడిఓ వెకటేశ్వర్లు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు అందుతున్న సౌకర్యాలు,మెనూ ప్రకారం భోజనం అందుతున్నవివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేసి నాణ్యతను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలుచేసారు.ఈ కార్యక్రమంలో వసతి గృహం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంపిణీకి సిద్ధంగా వన మహోత్సవ సంచులు

ప్రజాపక్షం/నెక్కొండ:2025 సంవత్సరం వన మహోత్సవ మొక్కల పెంపకానికి వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని 39 గ్రామ పంచాయతీలలో నర్సరీల్లో మొక్కలు పెంచుట కై మండల పరిషత్ కార్యాలయంలో ప్లాస్టిక్ సంచులు పంపకానికై సిద్ధంగా ఉన్నాయి. 39 గ్రామ పంచాయతీలలో నర్సరీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు ఈ సంచులలో మొక్కలను పెంచి 2025 సంవత్సరం వర్షాకాలంలో వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు పంపిణీకి సిద్ధంగా నర్సరీల లో చెట్లను సిద్ధంగా చేయడం కై ప్రభుత్వం ఇప్పటి నుండే నర్సరీ నిర్వాహకులకు ప్రణాళిక సిద్ధం చేసి వారికి దిశ నిర్దేశం చేయనున్నది.

## మోడల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/గణపురం:మోడల్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని గణపురం ఎంపీడీవో ఎల్ భాస్కర్ అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలతో శనివారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలను ఎంపీడీవో భాస్కర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రభుత్వ పాఠశాలలో వసతిగృహాలపై ప్రత్యేక దృష్టి సారించారని అందులో భాగంగానే ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. ప్రతి రోజు విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల ఉపాధ్యాయులు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్, పాఠశాల ప్రిన్సిపల్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు మౌలిక సదుపాయాలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రభుత్వ పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్ అన్నారు. టిఎస్ యుటిఎఫ్ ఆరవ మండల మహాసభ చంద్రశేఖర్ అధ్యక్షతన నర్సంపేట పట్టణంలో శనివారం జరిగింది. ఈ మహాసభల పరిశీలకులుగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్ లో ఉన్నటువంటి నిర్మాణపు పనులను, భవనాల కలరింగ్, వాష్ రూమ్స్ నిర్మాణం, విద్యార్థులు కూర్చోవడానికి అవసరమైన బల్లలు, ఇతర ఫర్నిచర్‌ను వెంటనే అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలని, పాఠశాలలలో గుణాత్మక విద్యను అందించడానికి ఉపాధ్యాయ లోకం నిరంతరం కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను జిపిఎఫ్, జిపిఎఫ్ లోన్స్, టీఎస్‌జెల్ ఐసి లోన్స్ ను ఉపాధ్యాయులకు అందజేయాలని కోరారు. డీఎస్సీ ద్వారా నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులకు టెక్నికల్ సమస్యలన్నింటినీ సత్వరమే పరిష్కరించి వేతనాలను అందించాలని డిమాండ్ చేశారు. తదనంతరం ఆరవ మండల మహాసభ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షులుగా ఎండి రాయబోస్ జడ్పిహెచ్ఎస్ గురిజాల, ప్రధాన కార్యదర్శిగా పి హర్జియ ఎంపియుపిఎస్ ఏనుగల్లు, కోశాధికారిగా అర్జున్ సాగర్ జడ్‌పిహెచ్ఎస్ మహేశ్వరం, ఉపాధ్యక్షులుగా సామల ఇంద్రాణి ఎంపీపీఎస్ మహేశ్వరం, పి. కుమారస్వామి మహేశ్వరం, కార్యదర్శులుగా చంద్రశేఖర్ జెడ్‌పిహెచ్ఎస్ గురిజాల, వి.రాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభల పరిశీలకులు కందగట్ల రమేష్ నూతన కమిటీచే ప్రమాణం చేయించారు.

## ధర్నాను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** రాష్ట్రంలో రైతులు గిరిజనులు, దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మహబూబాబాద్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ కార్యానిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన తలపెట్టిన గిరిజన రైతుల ధర్నాకు ఈ నెల 25 సోమవారం ఉదయం 10 గంటలకు మొదలవుతుందని, కావున ఈ ధర్నా కార్యక్రమానికి ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్దయెత్తున హాజరై ధర్నాను విజయవంతం చేయాలని ములుగు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## 26న రైతు కార్మిక సంఘాల ర్యాలీ

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** ఈనెల 26వ తేదీన జరుగే రైతు కార్మిక సంఘాల ర్యాలీని జయప్రదం చేయాలని రైతు కార్మికసంఘాల నాయకులు వీరగోని శంకరయ్య, గోనె కుమారస్వామి, సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, ముక్కెర రామస్వామి, గన్నారపు రమేష్‌లు అన్నారు. వరంగల్ కూరగాయల మార్కెట్‌లో విస్తృతంగా ప్రచారం చేసిన కార్మిక రైతు సంఘాల నాయకులు కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26వ తేదీన వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు జరుగు రైతు కార్మిక సంఘాల ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. రైతు కార్మిక సంఘాల నాయకులు వరంగల్ కూరగాయల మార్కెట్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మార్కెట్‌లోని కార్మికులకు కూరగాయల కొనుగోలు చేసేందుకు వచ్చిన ప్రజలకు వారు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా గంగుల దయాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా వారు మాట్లాడుతూ రైతులందరికీ పూర్తిగా పంట రుణాలు మాఫీ చేయాలని, రైతు వ్యతిరేక మూడు, నల్ల చట్టాలను రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ల ను రద్దు



చేయాలని, నెలకు కనీస వేతనం రూ. 26వేలుగా ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల , ప్రైవేటీకరణ ఆపాలని భూసేకరణ చట్టం 2013 ను అమలు చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, మహిళలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులను హత్యలను, అత్యాచారాలను అరికట్టాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాగర్, సుధమల్ల భాస్కర్, ఎంఏ పాషా, ఓదెల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కళాయాత్ర

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి గోల్కొండ బుచ్చన్న బృందం చేత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా శనివారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో చిన్నబోయినపల్లి, రామన్నగూడెం గ్రామంలో ప్రభుత్వ పథకాలపై ప్రజాపాలన కళాజాత నిర్వహించారు. సంవత్సర కాలంలో ప్రజలకు చేరువైన, చేరనున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వాటి ఆవశ్యకతను తెలియజేస్తూ వివరించారు. రాష్ట్రంలో ప్రజాపాలన కళాయాత్రతో పల్లె పల్లె తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారు. కళాయాత్రలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేస్తూ పథకాలపైన అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కళాబృంద నాయకులు గోల్కొండ బుచ్చన్న, ఈర్ల సాగర్, రామంచ సురేష్, రేలా కుమార్, ఉంద్రాతి భాస్కర్, కామెర దీపక్, మొగిలిచర్ల రాము, భద్రయ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం

### జిల్లా విద్యావనరుల అధికారి జ్ఞానేశ్వర్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలని జిల్లా విద్యావనరుల అధికారి మామిడి జ్ఞానేశ్వర్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని సర్వాపురం ఎస్‌సి పాఠశాలను శనివారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. పాఠశాల పక్కనే రోడ్డు ఏర్పాటుచేయాలని కాలనీ వాసులు కోరగా, మరిందరు వద్దన్న విషయమై స్థలాన్ని పరిశీలించారు. ఈవిషయం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సరిచేస్తామన్నారు. అనంతరం పాఠశాలను రికార్డులను పరిశీలించారు. ఇద్దరు ఉపాధ్యాయులు సెలవులో ఉండడంతో వారి సెలవు పత్రాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాల సామర్థ్యాలను పరిశీలించారు. చిన్నారి విద్యార్థి పాఠ్యాంశాన్ని చదువుతుంటే డీఈవో నేలపైకూర్చొని పాఠ్యాంశాన్ని పూర్తిగా విని చిన్నారిని అభినందించారు. ఈకార్యక్రమంలో ఏఎంఓ సృజన్‌తేజా, ఎంఈవో కొర్రసారయ్య, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఆన్‌లైన్‌లో సదరం క్యాంప్‌కు దరఖాస్తు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** దివ్యాంగుల కోసం నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం సధరం క్యాంప్‌ను నిర్వహించినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింహాస్వామి తెలిపారు . నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ఆర్థో విభాగానికి చెందిన 60మంది దివ్యాంగులకు ఆన్‌లైన్‌లో సధరం క్యాంప్‌కు దరఖాస్తు చేసుకోగా 40మంది హాజరు కాగా వారికి నిర్ధారణ పరీక్షలు చేసి పంపించారు. అర్హులైన దివ్యాంగులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయం నుండి సర్టిఫికెట్లను అందించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్ విరీన్, ఫిజియోథెరిప్పిస్ట్ నర్సింహారెడ్డి, వేణు, సురేందర్, డిఆర్‌డిఏ సదరం విభాగం అధికారులు శైలజ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు సంస్కారం ఉన్నతంగా ఎదిగేలా చేస్తుంది




**ప్రజాపక్షం/ధర్మసాగర్:** విద్యతో పాటు సంస్కారం ఉన్నతంగా ఎదిగేలా తోడ్పడుతుందని సైకాలజిస్ట్ హనుమకోండ జిల్లా సిడబ్ల్యు.సి సభ్యులు కజాంపూరం దామోదర్ అన్నారు.హనుమకోండ జిల్లా ధరన్మ సాగర్ కస్తూరిభాయి గాంధీ బాలికల విద్యాలయంలో సీనియర్ సిటిజన్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సైకాలజిస్ట్ హనుమకోండ జిల్లా సిడబ్ల్యు.సి సభ్యులు కజాంపూరం దామోదర్ విచ్చేసి మాట్లాడుతూ,విద్యార్థులు పాఠశాల దశనుండి విద్యాతో పాటు ఉత్తమ వ్యక్తిత్వాకి మూలమైన సంస్కారం వినయం విధేయత వృద్దులు తల్లిదండ్రులు పెద్దలు గురువులు పట్ల వినయవిధేయతలు ఉండాలని అన్నారు.తమజివితాలను విచ్చిన్నంచేసే ఎలాంటి తప్పుడు పోకడలకు తప్పుడు అలవాట్లకై దూరంగా ఉండాలని అన్నారు.అపరిచితులు ఆహ్వానిసై బైక్ ఎక్కడం తినుబండారాలు తీసుకోవడం వంటివి చేయా కూడదని అన్నారు.విధ్యార్థులు ప్రధానంగా విధ్యపై దృష్టి సారించాలని కోరారు.హనుమకోండ జిల్లా కలెక్టర్ అనుమతితో డి.ఇ.ఓ సూచనమేరకు నిర్వహించటం జరిగగిందని తెలిపారు.ఈకార్యక్రమములో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సువర్ణ,సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి లక్ష్మి నారాయణ,పెంచాల స్వామి,రెటైర్ హెచ్ఎం పాఠశాల స్టాఫ్ విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## మధ్యాహ్న భోజనం వంటలను పరిశీలించిన కాంప్లెక్స్ హెచ్ఎం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంగలను పాలకుర్తి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పి శోభారాణి సీఎంవో ఆదేశాల మేరకు శనివారం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట గది, మూత్రశాలలు వాడుకలో ఉన్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల వాతావరణం, భోజనం అన్నీ బాగున్నాయని, పిల్లలకు సరైన పోషక ఆహారం అందిచాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చిదురాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్ ఎం శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్, విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## 26న భారత రాజ్యాంగ వారోత్సవాలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఈ నెల 26న ఢిల్లీలో 75వ భారత రాజ్యాంగ అమోద దినోత్సవ సభ, తెలంగాణ భవన్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కరెన్సీ నోటుపై అంబేద్కర్ పోటో సాధన సమితి నిర్వహించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరెన్సీపై అంబేద్కర్ పోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురామ్ పిలుపునిచ్చారు. శనివారం జనగామలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పరశురామ్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారత దేశానిక స్వాతంత్ర్యం వచ్చినప్పటికి 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. ఇప్పటికీ 75 సంవత్సరాలు అవుతున్నందున వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకుల, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గట్టగల్ల సంజీవ, తిప్పారపు ప్రసాద్, తాళ్లపల్లి ఎల్లేష్, బొట్ల నగేష్, మబ్బు కర్నాఖర్, పల్లపు ఎల్లేష్, పగిడిపాటి శ్యామ్ పాల్గొన్నారు.

## 24న మద్యానికి బానిసలైన వారికోసం అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా ప్రజా చైతన్య ఆధ్వర్యంలో మద్యానికి బానిసలు అయిన వారికి ఈ నెల 24న హనుమకొండ బాలసముద్రంలోని సామాజగన్ భవన్‌లో అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనారోగ్యం పాలైనా, కుటుంబం లో గొడవలు జరుగుతున్నా, భార్యతో విడాకులు అవుతున్నా, సంపాదన అంతా తాగుడుకే ఖర్చు అవుతున్నా, జాబ్ చెయ్యకుండా, అప్పులు చేస్తున్నా, అస్తి తగలేస్తున్నా, ఫ్రెండ్స్ బందువులు, కుటుంబ సభ్యులు చెబుతున్నా, సమయం సందర్భం లేకుండా చీఫ్ లిక్కర్, గుడుంబా తాగుతున్నా? డాక్టర్, డీ అడిక్షన్ ట్రీట్‌మెంట్ తరువాత కూడా తిరిగి తాగుతున్నా అలాంటి వ్యక్తుల సమస్యకు పరిష్కారం కోసం ఈ సదస్సును నిర్వహిస్తున్నామని, అవసరమైన వారు హాజరై సమస్యకు పరిష్కారం చూసుకోవచ్చునని వారు తెలిపారు. ఇతర వివరాలకు 6309550012 నెంబర్‌లో సంప్రదించాలని వారు సూచించారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి
పి.నారాయణ బాబు




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** డిసెంబర్ 14 న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ని సద్వినియోగం చేసుకొని, రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి.నారాయణ బాబు అన్నారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయవాదులతో లోక్ అదాలత్ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని ప్రజల్లో నింపాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికి తే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే.జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి.అఖిల, లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫన్స్ కౌన్సెల్ జి.ప్రియాంక, స్పెషల్ పి.పి.విష్ణువర్ధన్ రావు, అడిషనల్ పి.పి.ఎండి రఫీక్, న్యాయవాదులు మంగళపల్లి రాజ్ కుమార్, కొత్తపల్లి చిరంజీవి, పారనంది సురేందర్, రావుల రమేష్, మడిపెల్లి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ గ్రామంలో నర్సరీలు ఏర్పాటు చేయాలి

ఆత్మకూరు మండల అభివృద్ధి
అధికారి శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఈజీఎస్ నర్సరీ ఏర్పాటు చేయాలని టార్గెట్లు పూర్తి చేయాలని, నర్సరీలో బ్యాగ్ ఫీలింగ్ నవంబర్ నెలాఖరులో పూర్తి చేయాలని, ఈనెల 26న ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలో ఉపాధి పనులు ప్రారంభమయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. సర్వే డేటా స్టార్ట్ చేసి షెడ్యూల్ ప్రకారం డాటా ఎంట్రీ పూర్తి చేయాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో రాజిరెడ్డి, ఈసీ రాము, టి ఏ లు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు..

## మెనూ ప్రకారం భోజనం అందించాలి



**ప్రజాపక్షం/గణపురం:**విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెనూ ప్రకారం భోజనం అందేలా చూడాలని తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలతో శనివారం మండల కేంద్రంలోని బాలుర వసతి గృహం కస్తూర్బా గాంధీ పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రతి నెల డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భంగా రిజిస్టర్లను తనిఖీ చేశారు.

## యోగా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ధర్మరావు పేట ఆయుర్వేద ఆసుపత్రి
వైద్యులు సదానందం



**ప్రజాపక్షం/గణపురం:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యోగ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని ధర్మారావుపేట ఆయుర్వేద వైద్యశాల వైద్యులు సదానందం అన్నారు. యోగ కేంద్రాన్ని శనివారం డాక్టర్ సదానందం అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయుష్మాన్ భరత్ లో భాగంగా ఈ జిల్లాలో మెదటి విడతలో 8 యోగ సెంటర్ లు రాగ అందులో ధర్మారావుపేట సెంటర్ ఒకటని తెలిపారు. యోగ కేంద్రం నిర్వహణలో భాగంగా పురుషుల విభాగానికి పూజారి విజయభాస్కర్ మహిళా విభాగానికి వసంత యోగ మాస్టర్ లుగా ప్రభుత్వం నియమించింది అన్నారు. ఈ యోగ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆకుల సుభాష్, వాల నర్సింగ రావు,ఆకుల రవీందర్, పోతుల విజేందర్, ఆకుల సదానందం,దామోదర్, జలపొరపు సాయిలు, దూలం శంకర్, గండు శ్రీధర్, శ్రీనివాస్ , బెనికి రాజు,పాలకుర్తి సుభాష్, గంపల వేణు,గండె ప్రకాష్, పూజారి బాబు,కటకం స్వామి, సింగం రాజ వీరు,బొల్లం రాజ మౌళి,కుమార్ బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తీర్చడానికి అందుబాటులో ఉంటాం

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. ఓ సిటీలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు క్యాంపు ఆఫీస్‌కు చేరుకొని తమ సమస్యలను కొండా మురళీధర్‌రావుకు విన్నవించారు. వారి సాధకబాధకాలు విన్న ఆయన సంబంధిత అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడి సమస్యల్ని పరిష్కరించారు. అవసరార్థులు పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాల్సినవసరం లేకుండా వీలైనంత త్వరగా పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్‌రావు మాట్లాడుతూ.. ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించాలన్నారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేనిపక్షంలో తనకు తెలుపాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. మీకు ఏ ఆపద వచ్చినా వెంటనే సంప్రదించాలన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులతో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం / నర్సంపేట :** శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ప్రతినెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించడం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సిఐ రమణ మూర్తి, ఎస్ఐ అరుణ్ లు పాల్గొని రోడ్డు భద్రత గురించి ,ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి విద్యార్థులతో కలిసి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా కార్లో సీటు బెల్టు ధరించని వారికి, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి విద్యార్థులు పుష్పగుచ్చాలు అందజేసి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. సిఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, కుటుంబ సభ్యులందరూ కూడా సంతోషంగా ఉండవచ్చున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ రావు, అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, పాఠశాల డీన్ రాజ్ కుమార్, ప్రోగ్రామ్ ఇంచార్జ్ రమేష్, అజయ్, పిటి శేఖర్, నిరోష తదితరులు పాల్గొన్నారు.

## నేడు గౌడ కార్తీక వనభోజన కార్యక్రమం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఖిలో వరంగల్ చిల్డ్రన్ పార్క్ లో ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుచున్న 22వ, గౌడ కార్తిక వనభోజన కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా లోని గౌడ సోదరులందరూ కుటుంబ సభ్యులతో హాజరుకావాలని గోపా హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, కొండ సురేఖ, దనుసరి సీతక్క, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎంతో పేరుగాంచిన ఖిలో వరంగల్ లో జరుగుతున్న ఈ గౌడ కార్తీక వనభోజన కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లాలోని పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గీతాంజలి హైస్కూల్‌లో ఫ్రూట్స్ డే సెలబ్రేషన్స్



**ప్రజాపక్షం/ నర్సంపేట:** నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో వారాంతపు కార్యక్రమాలలో భాగంగా ఫ్రూట్స్ డే ను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ ఫ్రూట్స్ వేషధారణలో వచ్చి ఆ ఫ్రూట్స్ ప్రాముఖ్యత,అందులో లభించే విటమిన్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు గారు మాట్లాడుతూ మన నిత్య జీవితంలో ఫ్రూట్స్ తినడం వల్ల కలిగే లాభాలు, విటమిన్ల వల్ల మన ఆరోగ్యం నిలకడగా ఉంటుందని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని పిలుపునిచ్చారు. విద్యార్థులందరూ తప్పకుండా ప్రతి రోజు ఫ్రూట్స్ తినాలన్నారు. ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్, ఇంచార్జ్ రాధ, ఉపాధ్యాయులు శ్రీలత, చందన, యాస్మిన్, వీణ, పింకీ, శారద, ఉమా, వెన్నెల, తల్లిదండ్రులుపాల్గొన్నారు

## కార్తీక వనభోజనాల పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ నర్సంపేట :** వరంగల్, హన్మకొండ జిల్లా ల గోపా కమిటీ ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) ఖిలా వరంగల్ లోని మధ్య కోటలో జరిగే కార్తీక వనభోజనాల పోస్టర్ ను శనివారం మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ గౌడ్, ధనసరి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్వర్ గౌడ్, వరంగల్, హన్మకొండ జిల్లాల శాసనసభ్యులు హాజరువుతున్నారని, గౌడ కుల బాంధవులు అధిక సంఖ్యలో హాజరై కార్తీక వనభోజనాల కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, గౌడ సంఘం నాయకులు కందుకూరి వెంకటేశ్వర్లు గౌడ్, బూర్గు సాయి రాజు గౌడ్, సట్ల సురేష్ గౌడ్, కందుకూరి అశోక్ గౌడ్, మేరుగు రమేష్ గౌడ్, దొమ్మటి శ్రీనివాస్ గౌడ్, బూర్గు కట్టయ్య గౌడ్, గోపగాని రాజు గౌడ్, మండ రవి గౌడ్, కందుకూరి జనార్ధన్ గౌడ్, పోశాల జనార్దన్ గౌడ్, గోపగాని చంద్రమౌళి గౌడ్, జలగం నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు పోరాటమా ఇదేనా అంటూ బ్యానర్లతో నిరసన ర్యాలీ



**ప్రజాపక్షం/వాజేడు:** అమాయక ఆదివాసులను చంపడమే మావోయిస్టు పోరాటమా..? అని పలువురు గిరిజన సంఘం నాయకులు ప్రశ్నించారు. ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పెనుగోలు కాలనీ గ్రామానికి చెందిన ఉయిక రమేష్ ఉయిక అర్జున్ అమాయక గిరిజనులైన ఇద్దరిని మావోయిస్టు గొడ్డలితో నరికి అతి కిరాతకంగా హతమార్చగా ఆ ఘటనను నిరసిస్తూ వివిధ గ్రామాల ప్రజలు గిరిజనులు గిరిజన సంఘం నాయకులు అధికారులు ఆదివాసులను చంపడం మావోయిస్టు పోరాటమా ఇదేనా అంటూ బ్యానర్లతో నిరసన ర్యాలీ నిర్వహించారు. వాజేడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సెంటర్ నుండి పెనుగోలు కాలనీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మావోయిస్టులు తమ ఉనికిని కాపాడుకోవడం కోసం అమాయక ఆదివాసి గిరిజనులైన ఉయిక రమేష్, ఉయిక అర్జున్ లను చంపడం అమానుషం అని, రమేష్, అర్జునుల హత్యలపై ప్రజా సంఘాలు స్పందించాలనే నినాదాలతో బ్యానర్లు చేతబట్టి ర్యాలీని చేపట్టారు.

## చాకరిమెట్లలో భక్తుల కార్తీక పూజలు

ప్రజాపక్షం/శివ్వంపేట: శివ్వంపేట మండలం లోని చిన్నగొట్టిముక్కుల శివారులో వెలసిన చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి దేవాలయ పరిసరాలన్ని కార్తీక మాసం పురస్కరించుకొని శనివారం అంజన్న నామస్మరణతో మార్మోగిపోయాయి. చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి స్వయంభూ క్షేత్రానికి కార్తీక మాసం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లాలతో పాటుగా జంట నగరాలు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన స్వామివారి భక్తులు దేవాలయంలో స్వామివారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు ఆంజనేయస్వామికి అభిషేకం, అర్చన, మన్యాసుక్త పారాయణం, బిల్వ దళార్చన, ఆకుపూజా, పంచామృతాలతో అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం, పూజల అనంతరం అర్చకులు భక్తులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రాంగణంలోని సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ భాస్కర రాయని ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించి, స్వామివారి మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శాస్త్రుల దేవదత్తు శర్మ, అర్చకులు శ్రీవత్సవ శర్మ, శ్రీహర్షశర్మ, చరణ్ శర్మ, దేవిశ్రీ ప్రసాద్ శర్మ, ప్రభురాజశర్మలతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలభైరవ జయంతి

ప్రజాపక్షం/రేగోడ్: కాలభైరవ జయంతి సందర్భంగా శనివారం ఆలయం లో కార్తీక మాసం సందర్భంగా శివమాలలు వేసుకున్న శివస్వాములు అయ్యప్పస్వాములు అభిషేకం చేసి చందనం పెట్టి కాలభైరవనికి అలంకరణ చేశారు ప్రత్యేక పూజలు నిర్వహించారు .అంజనేయ స్వామి గ్రామానికి ఏంత ముఖ్యమో కాలభైరవ సామి కూడా అంతే ముఖ్యమని అన్నారు. పూజారి శివకుమార్ మహేష్ సామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు అంశాలపై చర్చ

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: సెక్రటేరియట్‌లో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాట శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం బేటి అయ్యారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న పలు అంశాలపై చర్చించారు.

## గంజాయి సాగు చేసిన వ్యక్తికి ఐదేళ్లు జైలుశిక్ష



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: వ్యవసాయ భూమిలో పంటలు సాగు చేస్తే అధిక ఆదాయం వస్తుందని పంటతో పాటు పంట చేనులో గంజాయి మొక్కలు సాగుచేస్తే లక్షల లాభం గడించవచ్చని భావించిన వ్యక్తికి సంగారెడ్డిలో ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 25,000 జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి తీర్పు నిచ్చారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పెద్దలోని గ్రామంలో మంగలి వెంకటేశం అనే వ్యక్తి తన

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాపక్షం/శివ్వంపేట : ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు బాధితులకు ఆర్థికంగా బాసటగా నిలుస్తాయని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన ఆశమొల్ల అశోక్ కు ఎమ్మెల్యే సునీతారెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి మంజూరైన 45 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పిల్లుట్ల గ్రామంలో మండల సీనియర్ నాయకులు నాయిని దామోదర్ రెడ్డి, చింత స్వామి, బబ్బురి వెంకటేష్ యాదవ్, పిల్లి శివకుమార్ చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా చింత స్వామి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కొత్తపేట ఆశమొల్ల అశోక్ ను ప్రభుత్వం నుండి ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయించడం గొప్పదని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సంద్ర సుదర్శన్, పెద్దగౌడ బుర్ర పెద్దపోచగౌడ్, పిల్లి కృష్ణ, కమ్మరి సురేష్, బోను పుల్లయ్య, గుల్లయ్యాగారి రాములు,జనుముల గణేష్, పిల్లి పెద్ద వెంకటయ్య, కిష్టయ్య, సాలే వెంకటేష్, కర్రె శ్రీనివాస్ గౌడ్, పిల్లి శ్రీనివాస్, చిన్న వెంకటయ్య, మోనెగారి సత్తయ్య, దప్పు వెంకటేష్, గాండ్ల రాములు, మంగళపర్తి మల్లేష్, గాండ్ల అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియ పరిశీలన

### రాష్ట్ర ప్రధానఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శనరెడ్డి పరిశీలించారు. వీరు సంగారెడ్డి, అందోల్ ఆర్డీఓ కార్యాలయాలు తనిఖీ చేశారు. సంగారెడ్డి కలెక్టరేట్లో రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం జరిపారు. పవర్ పాయింట్, ప్రజెంటేషన్ ద్వారా నూతన ఓటర్ నమోదు ,ఎమ్మెల్సీ ఓటర్ నమోదు వివరాలు ఎన్నికల కమిషనర్‌కు కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన రెడ్డి శనివారం జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెనింగ్‌లను జిల్లాలోని సంగారెడ్డి అందోల్ నియోజకవర్గాలలో పర్యటించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి అందోల్ ఆర్డిఓ కార్యాలయాలను సందర్శించారు. సంగారెడ్డి ,అందోల్ కార్యాలయాలలో నూతన ఓటరు పరిశీలించారు. ఆన్లైన్ వేగవంతంగా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సంగారెడ్డి తార డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బిఎల్ఓలతో మాట్లాడి ఫారం 6,7,8 ఆన్లైన్ సాధారణ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి లోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచిన ఈవీఎంలను పరిశీలించారు. అనంతరం సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం అయ్యారు. జిల్లాలో ఎస్.ఎస్.ఆర్ 2025 ఓటరు నమోదు వివరాలు ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు వివరాలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారులు జిల్లాలోని ఆర్డీఓలు పాల్గొన్నారు.

# ధరణి సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: ధరణి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజావాణి సీఎం ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ప్రాధ్యాన్యం ఇవ్వాలని, రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పిర్యాదులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. ధరణి మాడ్యూల్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులు ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి రెవెన్యూ అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆర్డీఓలు ,తహసీల్దార్లతో ధరణి పెండింగ్ సమస్యలు ప్రజావాణి సీఎం ప్రజావాణి నూతన ఓటరు నమోదు ఎస్.ఎస్.ఆర్ 2025 తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ధరణి సమస్యల పరిష్కారం,ప్రజావాణి సమస్యల పరిష్కారం నూతన ఓటరు నమోదు తదితర అంశాలలో రెవెన్యూ యాంత్రాగం ప్రధాన భూమిక పోషించాలన్నారు. ధరణి మాడుల్స్ ఉన్న దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని మండల తహసీల్దార్లను ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. సక్సెషన్ ,పెండింగ్, మ్యూటిషన్, వంటి దరఖాస్తులకు అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ,డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టిన తరువాతే పరిష్కరిచాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులు వచ్చే నెల మొదటి వారం లోగా పూర్తి చేయాలన్నారు. కొత్తగా వచ్చే ప్రజావాణి దరఖాస్తుల కన్నా ముందే పాత వాటిని పూర్తిగా పరిష్కరించాలని ఆదేశించారు. మండల వారీగా పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా రెవెన్యూ అధికారులు కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. అక్రమ కట్టడలపై చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చెరువులు , ప్రభుత్వ భూములను కచ్చితంగా కాపాడాలన్నారు. పట్టణాలలో ఎల్.ఆర్.ఎస్ అప్లికేషన్‌లను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ పద్మజారాణి, జిల్లాలోని ఆర్డీఓలు ,తహసీల్దార్లు పాల్గొన్నారు.

# సంగారెడ్డి సెంట్రల్ జైలులో తనిఖీలు

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ శనివారం నాడు సెంట్రల్ జైలు కంది నందు తనఖీ నిర్వహించారు. ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్లూ ,గదులు, వంట గది, బాత్రూం లు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు. అన్ని ఖైదాలు బెరక్లూ క్షుణ్ణంగా పరిశీలించి వారికి కావాల్సిన అవసరాలు,సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ కు తెలియజేశారు. వారికి ఖైదీలతో సమయానికి బైల్స్ ,ములాఖత్, అందుతున్నాయా, కేసులు పరిష్కరించేదుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగింది. ఖైదీల కోసం వండె కూరగాయాలు, బియ్యం ఉన్న గదిని కూడ తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లీనిక్, కూడా పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:కొండాపూర్ మండలం సంగారెడ్డి పట్టణం సంగారెడ్డి మండలానికి చెందిన సి.ఎస్.ఆర్. ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. కొండాపూర్ మండలం సంగారెడ్డి పట్టణం సంగారెడ్డి మండలాలకు చెందిన 53 మంది లబ్దిదారులకు రూ. 17,68,500/ చెక్కులను పంపిణి చేసారు. ఎమ్మెల్యే కృషితో సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు మంజూరు చేయించడంపై లబ్దిదారులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కసాల బుచ్చిరెడ్డి,జైపాల్ రెడ్డి, విజేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు విఠల్,పాండు చక్రపాణి,, నర్సింలు, జివ శ్రీనివాస్ ,గోవర్దన్ రెడ్డి, శ్రీదర్ రెడ్డి లబ్దిదారులు పాల్గొన్నారు.

## యాబై శాతం రిజర్వేషన్లు కల్పించాలి

ప్రజాపక్షం/ కొండాపూర్ : కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టి పార్లమెంట్ లో బిల్లు పెట్టి చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కోరుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు ఈ నెల 25వ తేదిన హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా బీసీల సమర భేరి సదస్సును నిర్వహిస్తున్నట్లు బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి సిరిగిరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క సమర భేరి సదస్సు సభకు బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## చెరువులోకి చేప పిల్లలు



ప్రజాపక్షం/ సదాశివపేట : చెరువులోకి చేపపిల్లలను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న మత్స్యకారులకు అన్ని రకాల చేప పిల్లలను సకాలంలో అందజేయలన్నారు. సదాశివ పేట లోని ఊటా చెరువులో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్థానిక బిఆర్ఎస్ నేతలతో కలిసి 28 వేల చేపపిల్లలను వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో షిఫరీష్ ఎ.డి. మున్సిఫల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ నాయకులు శివరాజ్ పాటిల్ ,కౌన్సిలర్లు సాతని శ్రీశైలం ,ఇంద్రమోహన్,తదితరులు పాల్గొన్నారు.

## హైమాక్స్ లైట్లు ప్రారంభం

ప్రజాపక్షం/ సదాశివపేట : సదాశివపేట పట్టణంలోని కొన్ని వీధుల గుండ రాజ్యసభ సభ్యుడు సంతోష్‌రావు నిధులతో సదాశివపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లను శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ,బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్‌లు కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో గాంధీ చౌక్ వద్ద శ్రీకృష్ణ నగర్ కాలనీ ఆరవ వార్డులో కబరస్థాన్‌లో ప్రజల సౌకర్యార్థం హైమాక్స్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హైమాక్స్ లైట్ల ఏర్పాటుకు కృషి చేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు ప్రజల తరుపు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు సాతాని శ్రీశైలం, ఇంద్రమోహన్ గౌడ్, ఆకుల శివ ,ప్రకాష్, శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు మోబిన్ ,నాగుల విజయకుమార్ ,ఖాజా ,బరాడి, శివ, మంచిగారి అంజనేయులు ,నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం మండలం బహిరన్ దిబ్బ గ్రామానికి చెందిన లేకి కవిత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మండల పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి బైరన్ దిబ్బ గ్రామ మాజీ సర్పంచ్ కోర్మోని ప్రభులు అందజేశారు. వారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం ఆర్ఆఫ్ పథకము నిరుపేదలకు అండగా నిలుస్తుంది అన్నారు. నాయకులు బసవరాజ్, అశోక్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ కాంగ్రెస్ నేతల సంబరాలు

**ప్రజాపక్షం/గజ్వేల్:** జార్ఖండ్ తో పాటు ప్రియాంక గాంధీ గెలుపు పట్ల శనివారం గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ దేశ సంపదను దోచుకోవడానికి కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కై అప్రజాస్వామికంగా మహారాష్ట్రలో బిజెపి విజయం సాధించిందని ఆరోపించారు. ప్యాక్స్ మాజీ చైర్మన్ వెంకట్ నర్సింహారెడ్డి, మున్సిపల్ కౌఆప్షన్ మెంబర్ గంగిశెట్టి రాజు, జిల్లా మైనార్టీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు సమీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వహీద్, మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతిన్, నాచగిరి ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణతో కలిసి ఆయన మాట్లాడారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దేశంలోని కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాడానికి అవినీతిపరులంతా ఏకమై మహారాష్ట్రలో రాజకీయ చక్రం తిప్పారని, దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా మతాల మధ్య, కులాల మధ్య చిచ్చులు రేపుతూ అధికారం చేజిక్కించుకుంటున్న భాజాపాకు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. అవినీతి రహిత పాలన కోసం దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని, త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన ప్రియాంకకు అఖండ విజయాన్ని చేకూర్చిన వాయనాడ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ప్రధాన కార్యదర్శి నక్కా రాములు గౌడ్, నాయకులు గాడిపల్లి శ్రీను, జమీర్, అజహర్ అజ్గర్ కన్నాయాధవ్, గుంటుకు శ్రీను, ఉడెం శ్రీనివాస రెడ్డి, బలరాజ్ గౌడ్, దప్పు గణేష్, కోడకండ్ల బాలు, సురేష్ పాల్గొన్నారు.

## 14న జాతీయ లోక్ అదాలత్

**ప్రజాపక్షం/గజ్వేల్:** డిసెంబర్ 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం గజ్వేల్ కోర్టులో సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపల్ అడిషనల్ సివిల్ జెడ్జి, మండల సేవాధికార సంస్థ చైర్మన్ ప్రియాంక ఆధ్వర్యంలో జరగగా, భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు పిలుపు మేరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో రాజీపడదగ్గ కేసుల పరిష్కారం, సత్వర, సమన్యాయం కొరకు లోక్ అదాలత్ చక్కని వేదికని అభివర్ణించారు. కక్షిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోనేందుకు పోలీస్ విభాగము, సంబంధిత అధికారులు కృషిచేసి ఎక్కువ మందికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

# గ్రామ పంచాయతీ రికార్డుల పరిశీలన

**ప్రజాపక్షం/కొల్చారం:** కొల్చారం గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులను పెంపొందించే విధంగా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య అన్నారు. కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పర్యటనలో భాగంగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందించే పోషక పదార్థాల వల్ల కలిగే లాభాలను గురించి పిల్లలతో ముచ్చటించారు. గ్రామ పంచాయతీ సంబంధించిన రికార్డులను పరిశీలించి, గ్రామంలోని డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక ,వన నర్సరీలను సందర్శించి మొక్కల పెంపకంపై పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, ఫీల్డ్ అసిస్టెంట్ పోచయ్యలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులను పెంపొందించే విధంగా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని, గ్రామాలలో ప్లాస్టిక్ వాడకం తగ్గించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పంచాయతీ కారోబార్ వంశీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు ఎప్పుడు?



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మెదక్ జిల్లా లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు రెండే ఉండడంతో పేద విద్యార్థులు ఉన్నత చదువుకు దూరమవుతున్నారని ఎన్ఎస్‌యుఐ నాయకులు చీర్ల నాగరాజు యాదవ్ పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి మరో రెండు కళాశాలలు ఏర్పాటు చేయాలని గతంలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. వారు శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ తూప్రాన్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఇప్పటివరకునెరవేరలేదన్నారు. మనోహరాబాద్, తూప్రాన్, చేగుంట పరిసర ప్రాంతాలలో ఉండే విద్యార్థులు చాలామంది. హైదరాబాద్‌కు వెళ్లి ఉన్నత చదువులు చదివే స్తోమత లేక ఇంటర్మీడియట్ వరకే చదువుకు స్వస్తి చెప్పి కంపెనీలోకి వెళ్లే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీకళాశాలఏర్పాటు చేయాలని కోరారు.

# నేడు రాజ్యాంగ దినోత్సవ ఉత్సవం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ఈనెల 24న మెదక్ పట్టణంలోని ఇందిరా గాంధీ అవుట్ డోర్ ఆడిటోరియంలో 75 ఏళ్ల రాజ్యాంగ దినోత్సవ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్)జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. శనివారం నిజాంపేట మండల కేంద్రంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పి.శంకర్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తరతరాలుగా కుల వ్యవస్థ మూలంగా విద్యకు, ఉపాధికి సామాజిక ,ఆర్థిక, రాజకీయ రంగాలకు దూరంగా నెట్టివేయబడి బానిసలుగా జీవిస్తున్న కోట్లాదిమంది అనగారిన వర్గాల జీవితాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం వెలుగులు నింపిందని తెలిపారు .ఆదివారం నాడు మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే రాజ్యాంగ దినోత్సవ ఉత్సవ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరవుతున్నారని తెలిపారు. అదే విధంగా హైకోర్టు న్యాయవాది పొన్నం దేవరాజ్ గౌడ్ బహుజన నాయకులు రాచకొండ వెంకన్న, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ తదితరులు హాజరవుతారని తెలిపారు. రాజ్యాంగ ఫలాలు పొందిన ప్రతి ఒక్కరూ ఈ రాజ్యాంగ ఉత్సవానికి తదితరులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ దళిత నేత కొనపూర్ సాగర్,డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, వివిధ సంఘాల నాయకులు కొమ్మాట బాబు, బత్తులరాజన్న, రాగుల బాబు బండారి ఎల్లం పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీలదే హవా

**ప్రజాపక్షం/పాపన్నపేట:** దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీల హవా రాబోయే కాలంలో కొనసాగుతుందని చెప్పడానికి మహారాష్ట్ర ఝార్ఖండ్ రాష్ట్రాల ఎన్నికలే మంచి ఉదాహరణ అని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మహారాష్ట్రలో ఉన్నటువంటి రెండు శివసేన పార్టీలు, ఎన్‌సిపి పార్టీకి వచ్చినటువంటి ఓట్లు సీట్లు, అదేవిధంగా జార్ఖండ్ లో ముఖ్య మోర్చా పార్టీకి వచ్చినటువంటి సీట్లు ఓట్లు లలో ప్రాంతీయ పార్టీలదే హవా కొనసాగిందన్నారు. జాతీయ పార్టీలైనటువంటి కాంగ్రెస్ బిజెపి, తెలంగాణలో సింగిల్ డిజిట్ లగే పరిమితమవుతుందన్నారు.

## కొనుగోలు కేంద్రం పరిశీలన

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం మండలం సీతానగర్ రైతులు చేసిన రాస్తారోకో పలు పత్రికల్లో ప్రచురించడంతో స్పందించిన జిల్లా అధికారి డిఎం హరికృష్ణ శనివారం సీతానగర్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఐకెపి సెంటర్ దగ్గర ఉన్న రైతులతోటి రైస్ మిల్ యజమానులతో మాట్లాడి రైతులకు ఎటువంటి ఇబ్బందులు పెట్టవద్దని మిల్లర్లకు హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ శరణప్ప, ఏఈఓ నవీన్ కుమార్ సిసి అబీబ్ మండల పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, జైపాల్, హనుమయ్య, సాయిలు, బేతయ్య, కిష్టయ్య, దుర్గయ్య తదితరులున్నారు.

## మురళీకృష్ణ ఆలయంలో సత్యనారాయణ వ్రతాలు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రతినిత్యం దేవుని వద్ద దీపాలు వెలిగిస్తే మంచి ఆలోచనలు కలుగుతాయని రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి అన్నారు. మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామ శివారులో గల మురళీకృష్ణ ఆలయంలో శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు మాట్లాడుతూ, ప్రతినిత్యం పూజలు చేయడం వల్ల సకల శుభాలు కలుగుతాయని అన్నారు. తద్వారా మనిషి ఆరోగ్య పరిస్థితి కూడా నిలకడగా ఉంటుందని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్యాంసుందర్ శర్మ, రామ్‌శర్మ, రాజశేఖర్ శర్మ, బొమ్మ యాదన్న గుప్త, నర్సింలు గుప్త, ఇంద్రసేనారెడ్డి, సాయిబాబా, మహేందర్, శ్రీకాంత్, విజయ్, బిక్షపతి గౌడ్, నరసింహులుగౌడ్ పాల్గొన్నారు.

## సివిల్ కానిస్టేబుల్‌గా సత్యనారాయణ

**ప్రజాపక్షం/టేక్మాల్ :** మండల కొరంపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఈర్నల సత్యనారాయణ సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు. ఈ సందర్భంగా శనివారం రోజున ఈర్నల సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా మైనార్టీ కమిటీ చైర్మన్ షేక్ మజ్జార్ మాట్లాడుతూ, ఈర్నల సత్యనారాయణను ఆదర్శంగా తీసుకోని జీవితంలో ఉన్నత స్థాయి లో ఎదిగేందుకు కష్ట పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరంపల్లి మాజీ సర్పంచ్ సందూరి మల్లారెడ్డి, బొడగట్టు మాజీ సర్పంచ్ పట్లోళ్ల భూమిరెడ్డి, నాయకులు రాజు, షేక్ బాబా, ఆసిఫ్, బాలూ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబమంతా కలిసి ఉండాలి

**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ పాఠశాల ఎన్సిసి 92 మంది విద్యార్థులు జాతీయ ఎన్సిసి డే సందర్భంగా శనివారం కొండపాక ఆనంద వృద్ధాశ్రమ నిలయాన్ని సందర్శించి వృద్ధులను ఆశ్రమంలో చేరడానికి కారణాలను తెలుసుకొని కంటతడి పెట్టారు. విద్యార్థులకు పెద్దల పట్ల గౌరవము, వారి యోగక్షేమాలను తెలుసుకోవాలని, వృద్ధులను ఒంటరి వారిని చేయవద్దని, కుటుంబమంతా కలసి ఉండాలని మనోవేదనను వెలిబుచ్చారు. వృద్ధాశ్రమంలోని సౌకర్యాలను విద్యార్థులు అడిగి తెలుసుకోవడంతో పాటు వృద్ధులకు పాలు, పండ్లు, నిత్యవసర సరుకులు అందించి వృద్ధాశ్రమాన్ని శుభ్రపరిచినట్లు పాఠశాల ఎన్సిసి అధికారి వెంకటేశం తెలిపారు. వృద్ధాశ్రమంలో ఉంటున్న వారి జీవన ప్రయాణం వర్ణాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాల్య దశ నుండే తల్లిదండ్రుల పట్ల, కుటుంబంలోని పెద్దలపట్ల ప్రేమగా ఉండాలని, యోగక్షేమాలు తెలుసుకోవాలని స్పష్టం చేశారు. ఆనంద నిలయ నిర్వాహకులు పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం..

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని కోరుతూ శనివారం హైదరాబాదులో జరిగిన మహిళా రిజర్వేషన్ బిల్లు సదస్సుపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతితో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ, జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా నుండి మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు గొలి లావణ్య,ఉపాధ్యక్షురాలు గడ్డం స్వరూప, రాజేశ్వరి, శోభ, కర్మ బేగం తదితరులు పాల్గొన్నారు.

# 26న ప్రజా పాలన జాతర కార్యక్రమాలు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రభుత్వం ఏర్పటై ఏడాది పాలన పూర్తి చేసుకున్న ప్రజాపాలన విజయోత్సవాలను ఈనెల 26 నుండి మండల వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ నాగేశ్వర్ అన్నారు. విజయోత్సవాలలో భాగంగా పనుల జాతర నిర్వహిస్తామని అందులో భాగంగా గ్రామాల వారిగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో నూతనంగా చేపట్టబోయే నర్సరీలు, పశువుల పాకల నిర్మాణం, కోళ్ల పారాలు, కంపోస్ట్ గుంతలు తీయడం, వ్యవసాయ పొలాలకు బాటలు వేయడం, చెక్ డ్యామ్ ల నిర్మాణం, పారం పొండ్లు, ఊట కుంటలు, సీసీ రోడ్ల నిర్మాణం, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, మొదలైన అవసరమగు పనులను చేపట్టడుకు ఉపాధిహామీ టెక్నీకల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో శనివారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధిహామీ పనులు చేపట్టెందుకు గ్రామాలలో అన్ని రకాలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పనుల జాతర కార్యక్రమాల పర్యవేక్షణకు ఏదైనా గ్రామపంచాయతీకి స్థానిక ఎమ్మెల్యే వచ్చి పనులు చూడొచ్చని, మిగతా గ్రామాలకు జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.

# ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** స్థానిక సెయింట్ అంటోని ఉన్నత పాఠశాలో జిల్లాస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శన 2024 ముగింపు ఉత్సవాలు అట్టహాసంగా శని వారం నాడు ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ శాసన సభ్యులు చింతాప్రభాకర విశిష్ఠ అతిథిగా హాజర య్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నివేదిక సమర్పించారు. ఈ సంవత్సరం మొత్తంగా 801 ప్రదర్శనలు ప్రదర్శించారని, 998 మంది విద్యార్థులు 460 మంది ఉపాధ్యాయులు వచ్చారని తెలిపారు. ముఖ్యఅతిథి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లా డుతూ మనము ఉన్నతమైన కలలు కనాలని వాటిని నిజ మయ్యే వరకు విశ్రమించవద్దని తెలిపారు. విశిష్ట అతి థిగా హాజరైన స్థానిక సంగారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యులు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఈ రోజుల్లో అద్భుతమైన మేధస్సుతో ఆవిష్కరణలు చేస్తున్నటువంటి శాస్త్రవేత్తలను కొనియాడారు. తరువాత గౌరవ అతిథుల చేతుల మీదుగా జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనల విజేతలుగా నిలిచిన ఉన్నత పాఠశాలలకు సంబందించి ఏడు మందికి ప్రథమ , ఏడు మందికి ద్వితీయ బహుమతులు ఇవ్వబడ్డాయి. ప్రాథమికోన్నత స్థాయిలో 7 మందికి ప్రథమ, 7 మందికి ద్వితీయ బహుమతులు అంజేసారు.

## అండగా నిలవాలి

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖను సిద్దిపేట పట్టణ మాజీ అధ్యక్షుడు గుండెటి శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా శాలువాతో మంత్రి కొండు సురేఖను సన్మానిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సిద్దిపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్ని కల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని సూచిం చారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటి పథకాలను విస్తృతంగా ప్రచారం చేయా లన్నారు. రైతులకు 2లక్షల రుణమాఫీని ఇంటిం టికి ప్రచారం చేయాలని సూచించారు. పట్టణ మాజీ అధ్యక్షుడు జి.శ్రీనివాస్ నామినేటెడ్ పోస్టుల్లో సిద్దిపేట నాయకులకు అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. అక్కా మా సిద్దిపేటపై మీ ఆశీ ర్వాదం ఉండాలని, మీరు మాకు ఎప్పుడు అండగా ఉండాలన్నారు. సిద్దిపేట నియోజక వర్గానికి వచ్చి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాలని కోరారు. మీ ప్రోత్సాహం ఉంటే మరింత ఉత్సాహంగా పనిచేస్తామని మంత్రికి విన్నవించారు. ఈకార్యక్రమంలో సిద్ది పేట కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనపై కళాజాత

**ప్రజాపక్షం/కోహెడః** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ సాంస్కృ తిక సారథి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బృందం గ్రామ గ్రామాన ప్రజాపాలనపై కళాజాత కార్య క్రమం నిర్వహించారు.శనివారం కొహెడ మండ లంలోని శ్రీరాములపల్లి, తంగళ్ళపల్లి, శనిగరం గ్రామాల్లో ఈ కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా కళా బృందం సభ్యులు ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు అర్థమయ్యే విధంగా అద్భుతంగా పాటలు పాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఉచిత బస్ సౌకర్యం మహిళలకు వరంగా మారుతోందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 10లక్షలు, ఉచిత విద్యుత్, రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్‌కు 500 బోనస్, రాబోయే ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల గురించి ప్రజలకు వివరిం చారు.బృందం లీడర్ మొగిలిపాక స్నేహ, సభ్యులు పాతపల్లి సొమ్మ, మనోహర్ సింగ్, కందుకూరి శంకర్ బాబు, ఎలగందుల భాస్కర్, శైలజ, అరుణ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అదానీని అరెస్టు చేయండి

**ప్రజాపక్షం/పాలకుర్తి:**తక్షణమే అదానిని అరెస్టు చేసి దేశ ప్రతిష్టను కేంద్ర ప్రభుత్వం కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నా రు. ఈరవెన్ను గ్రామంలో సీపీఎం శాఖ మహాస భను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అదా ని దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా లంచాలు ఇవ్వడం దుర్మార్గమన్నారు. సీపీఎం నాయకులు సింగారపు రమేష్, చిట్యాల సోమన్న, ఎండీ షబానా,మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సోమనత్యం, మానసపల్లి నాగయ్య ఉన్నారు.

## చివరి దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్లు

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** జిల్లాలో దాన్యం కొను గోలు చివరి దశకు చేరుకుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లాలోని పౌరసరఫరాల శాఖ అధి కారులు మార్కెటింగ్ శాఖ అధికారులు ,ఆర్డీఓలు తహసీ ల్దార్లు ఎంపిడిఓలతో దాన్యం కొనుగోళ్ల సీసీ ఐ పత్తి కొనుగోలు కేంద్రాలపై కలెక్టరేట్లో జరిగిన సమీక్ష సమా వేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని వివిధ మండ లాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్ప టివరకు 1,10,000 మెట్రిక్ టన్నులు దాన్యం కొను గోలు చేయడం జరిగిందని తెలిపారు. రైతుల ఖాతాలో సుమారు 160 కోట్ల రూపాయలు జమ చేయడం జరి గిందన్నారు. సన్న రకం, దాన్యానికి వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నట్లు తెలి పారు. సన్న రకం దాన్యానికి వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నట్లు తెలి పారు. జిల్లాలో పత్తి 3.48 లక్షల ఎకరాల్లో పత్తి పంట పండింది. దాదాపు 11.50 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటి వరకు 1.5త అది కారులు లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 22 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయన్నారు. జిన్నింగ్ మిల్ తనికీలు చేయా లన పత్తి రైతులకు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాల న్నారు. సిసిఐ ఇబ్బందులు గుర్తించి పరిష్కరించాల న్నారు. మాయిచ్చరు ఎఫెక్టివ్ ప్రకారం ఉండేలి రైతులకు పేమెంట్స్ ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డిఆర్ఓ పద్మజారాణి జిల్లా వ్యవసాయా ధికారి శివకుమార్, డి ఎండసిఎస్ కొండలరావు, పౌరస రఫరాల శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, అదనపు పిడిఓఆర్ డిఏ జంగారెడ్డి ఆర్డీఓలు తహసీల్దార్లు సంబంధిత అధికా రులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో సంబరాలు

**ప్రజాపక్షం/ హుస్నాబాద్:** కాంగ్రెస్‌పార్టీ జాతీయ నా యకురాలు ప్రియాంకగాంధీ వాయినాడులో గెలుపు పట్ల శనివారం హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు పంచి పెట్టి టాపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.నాయకులు మాట్లాడుతూ దేశంలో పెరిగి పోతున్న అవినీతి అంతానికి తొలి మెట్టుగా నేడు కాంగ్రెస్ పార్టీ కి పూర్వవైభం తేవడానికి మన నాయకురాలు ప్రియాంకగాంధీ గెలుపే ఒక ఉద హరణంగా వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బంక చందు, సహకార సంఘం చైర్మెన్ బొల్లిశెట్టి శివయ్య, నూతన వ్యవసాయ మార్కెట్ కమీటి చైర్మెన్‌గా ఎంపిక చేయబడ్డ కంది తిరు పతిరెడ్డి, డైరెక్టర్లు యాదవరెడ్డి, తేరాల మారుతి, బార తిదేవి, కౌన్సిలర్లు సరోజన, నాయకులు గాజుల భగ వాన్, కైలు నాయక్, రమేశనాయక్, రాములు,మైదం శెట్టి మనోజ్, తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట మండల కేం ద్రంలో మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జంక్షన్ లో కేక్ కట్ చేసి వర్ధన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ లో సి హెచ్ సి నందు పేషెంట్లకు పండ్ల పంపిణీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తూర్పు.కుమారస్వామి మాట్లాడుతూ, ఆర్ఎస్ ప్రవీణ్ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడు గురుకుల పాఠశాలల సెక్రటరీగా పనిచేసి ఎంతోమంది పేద విద్యార్థులను ముందు తీసుకుపోవడం జరిగింది. దీనిలో భాగంగా పెద విద్యార్థులు సోషల్ వెల్ఫేర్ స్కూల్లో చదువుకొని డాక్టర్లుగా ఇంజనీర్లుగా, పిహెడి స్కాలర్ లుగా,ఉన్నతంగా ఎదగడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా పేద విద్యార్థు లైన ఆనంద్, పూర్ణాలు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించ డంలో ఎంతో ట్రైనింగ్ ఇచ్చి ప్రోత్సహించినారు. ప్రవీణ్ కుమార్ జీవితంలో మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని రాజకీయంగా ముందుకు వెళ్లాలని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఆత్మ చైర్మన్ గోపాలరావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కోమండ్ల హిలేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నూనె భిక్షపతి, కౌన్సిలర్లు తోటకూర రాజమణి, బానోత్ అనిత శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సిల్వర్ కుమార్ స్వామి, తుమ్మల యాకయ్య, పొను గోటి భాస్కర్ రావు, గొడిశాల శ్రీను, ఎరుగొండ వేణుగో పాలరావు, పొనుగోటి చందర్ రావు, పాతం రాజు, అయిత ఎల్లయ్య, మన్నూరి సోము, పిట్టల రాజు, మారి పట్ల వేణు, మరుపెల్లి వంశీ, మరిపట్ల మస్తాన్, గజ్జెల నవీన్, గద్దం అశోక్, మల్లేపాక అశోక్ ఉన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక మండలం రాజక్కపేట మధిర గ్రామం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన జిల్లెల్ల రాజెల్లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రాజెల్లు నిరుపేద కుటుం బంలో కావడంతో గ్రామస్తులు, రాజెల్లు చిన్న నాటి మిత్రులు కలిసి కట్టుగా రూ.52000/విరాళాలు సేకరించి మృతుడు కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. బిఆర్ఎస్ నాయ కులు బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో కాస్తి చందు, శంకర్, స్వామి, బైకరి బాలరాజు, పర్శరాములు తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/దుబ్బాక:** 75 యేళ్ళ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలని, గ్రామ గ్రామాన పండు గల నిర్వహించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ డిమాండ్ చేశారు. శనివారం దుబ్బాకలో భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమ కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..75 యేళ్ళ రాజ్యాంగ ఉత్సవాలను పురస్కరించుకొని నవంబర్ 26 నుండి జనవరి 26వరకు డిబిఎఫ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది అమ్మన రామచంద్రారెడ్డి, పల్లె రామస్వామి, భీమ్ శేఖర్, దత్తం స్వామి, కనకరాజు తదిత రులు ఉన్నారు.

## యాసంగి పంటలపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/దుబ్బాక:**యాసంగి పంటల సాగుపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. యాజమాన్య పద్ధతులు, తెగుళ్ల నివారణపై సలహాలు, సూచనలు అందజేశారు. శనివారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్‌లో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో జిల్లా వ్యవసాయశాఖధికారి రాధిక హాజరై పంటల సాగుపై పలు సూచన చేశారు. పంటలకు తెగుళ్ల సోకితే తప్పనిసరిగా వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సలహాలు, సూచనలు పాటించాలన్నారు. పామాయిల్ పంటను సాగు చేయడం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లారెడ్డి, ఎవో ప్రవీణ్, ఎఈవో రేణుక తదితరులు ఉన్నారు.

## ములుగులో బిజెపి నాయకుల సంబరాలు



**ప్రజాపక్షం/ములుగు టౌన్:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నిక లలో భారతీయ జనతా పార్టీ కూటమి చారిత్రాత్మక విజయం సాధించడంతో ములుగు జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ములుగు కేంద్రంలో శనివారం నిర్వహించారు. బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్య క్షుడు సిరికొండ బలరాం మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నికైనా బిజెపి గెలుపే లక్ష్యంగా నరేంద్రమోదీ పరిపాల నను ఆకాంక్షిస్తూ విజయాలను అందిస్తున్నందున రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి అధికారం దిశగా ముందుకు పోతున్నందున రాబోయే ఎన్నికలలో తెలంగాణ ప్రజలు కూడా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్రచారి, జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్‌రావు, జిల్లా క్రియాశీల ప్రముఖ్ భూక్య జవహర్, ఎస్‌సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రామరాజు జాడి, ఓబిసి నాయ కులు పల్ల బుచ్చయ్య, జిల్లా కార్యదర్శి వల్లూరి మహేందర్, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్‌కుమార్, ప్రచార కార్య దర్శి రవిరెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రాయంచు నాగ రాజు, తదితరులు పాల్గొన్నారు.